# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 14 డిసెంబర్ 2024


## రోడ్డుపై విరిగిపడ్డ చెట్టుకొమ్మ

**రామసముద్రం, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**

రామసముద్రం, చెంబకూరు రోడ్డు మార్గంలోని శనీశ్వరస్వామి ఆలయం వద్ద చింతకొమ్మ విరిగి రోడ్డుపై పడింది. మహావృక్షం అయిన పెద్ద చింతచెట్టు రోడ్డుపై పడింది. ఈ నేపథ్యంఓ ఒక పక్క కొమ్మ పూర్తిగా విరిగి రోడ్డుపై పడింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రయాణీకులు ఊపిరి పీల్చుకొన్నారు. వాహన రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. అధికారులు చర్యలు తీసుకోవాని ప్రయాణీకులు కోరుతున్నారు.



## పించా ప్రాజెక్టు దిగువ ప్రాంతవాసులకు హెచ్చరికలు

**గేట్లు ఎత్తి 1270క్యూ చెక్కులనీరు విడుదల**

**రాత్రి వేళల్లో ఏరు దాట రాదని ఆదేశాలు జారీ చేసిన అధికారులు**

**రాజంపేట, డిశంబర్,13, ప్రభాతవార్త**



ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ ప్రాంతం నుంచి పించా ప్రాజెక్టుకు 750 క్యూసెక్కులు నీరు చేరడం జరుగుతుంది. ఇంకా భారీ నుంచిఅతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, పించా ప్రాజెక్టు దిగువ ప్రాంతాల వాసులకు సంబంధిత శాఖ ఇంజనీర్ అధికారి నాగేంద్ర నాయక్ ఆ ప్రాంతాల వాసులకు శుక్రవారం హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పింఛా ప్రాజెక్టులోకి 750 క్యూ చెక్కులనీరు చేరడం జరుగుతుందనీ, దీనికి అనుగుణంగా శుక్రవారం రాత్రి 9గంటలకు ఫించా ప్రాజెక్టు గేట్లు ఎత్తి 1270క్యూ చెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుందన్నారు. దిగువ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఏరును దాట రాదని రాత్రుల సమయాలలో దిగువ ప్రాంతాల వారు ఏరు వైపు వెళ్లొద్దని, ఏరు దాటే ప్రయత్నం చేయరాదని అందరు అప్రమత్తంగా ఉండాలని అదికారులు ఆదేశాలు జారీ చేశారు.

# గుండ్లపల్లి క్వారీ నుంచి రాళ్ల వర్షం

- పరుగులు పెట్టిన రైతులు - తృటిలో చిన్నారులకు తప్పిన ముప్పు - భయాందోళనలో గుండ్లపల్లి ప్రజలు







**ఓబులవారిపల్లె, డిసెంబరు 13, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి గ్రామానికి సమీపంలోని క్వారీ నుంచి ఉదయం 11 గంటలకు రాళ్ల వర్షం కురిసింది. ఈ సంఘటనలో క్వారీకి సమీపంలోని పంట పొలాల్లో పనులు చేసుకుంటున్న రైతులు, చిన్నారులు ప్రాణ భయంతో పరుగులు పెట్టారు. క్వారీ నుంచి పెద్ద శబ్ధంతో వేగంగా దూసుకొచ్చిన రాళ్లు పక్కన పడడంతో సమీపంలోని రైతులు ఎండ కోసం వేసుకున్న తార్పాలిన్ పట్టతో రైతులు మహిళలు, చిన్నారులకు ప్రాణగండం తప్పింది. ఈ క్వారీ రాళ్లఓ మా గ్రామానికి ప్రమాదం పొంచి ఉందని రాత్రిపూట ఎలా గడపాలని గ్రామస్థులు బిక్కు బిక్కుమంటున్నారు. గత 15 ఏళ్ల క్రితం గుండ్లపల్లి గ్రామానికి కూతవేటు దూరంలో ఓ క్వారీ వెలిసింది. అక్కడి రాళ్ల తొలగతింపునకు గ్రానైట్ కూలీలు డైనమెట్లు పేల్చడంతో తరచూ రాళ్ల సమీప పొలాలతో పాటు గ్రామానికి సమీపంలో పలుమార్లు పడిన సంఘటనలు ఉన్నాయి. అప్పట్లో క్వారీ యాజమాన్యంపై గ్రామస్థులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. అప్పటి రెవెన్యూ అధికారులు వారి యాజమాన్యానికి తగు జాగ్రత్తలు చేయడంతో కాలం వెల్లదీస్తూ వచ్చారు. అనంతరం క్వారీ కొన్నాళ్ల క్రితం మూసివేశారు. గత ఆరు మాసాలుగా తిరిగి క్వారీ ప్రారంభమై పనులు చేయడం మొదలు పెట్టారు. శుక్రవారం క్వారీలో రాళ్లు పేల్చడానికి పేలుడు పదార్థాలు వాడడంతో రాళ్లు క్వారీ పక్కనే టమోటా పంట సాగు చేస్తున్న ఈశ్వరయ్య, లోకేష్ నాయుడు, రెడ్డప్ప నాయుడు, సుధాకర్ నాయుడు, ప్రభాకర్ నాయుడు, తిమ్మప్ప నాయుడు, వేట మల్లికార్జునలు టమోటా కాయలు కోసి ట్రేలలో అమర్చుతున్నారు. ఒక్క ఉదుకున పెద్ద పేలుడుతో రాళ్లు దూసుకొచ్చాయి. అక్కడే టమోటా కాయలు ట్రేలుకు నింపుతున్న రైతులు బెంబేలెత్తిపోయారు. రైతులు ఎండ, వర్షానికి ఏర్పాటు చేసుకున్న తార్పాలిన్ పట్ట కప్పి ఉండడంతో రాళ్లు పట్టమీద పడడంతో కింద ఉన్న మహిళలు, చిన్నారులకు ప్రాణాపాయం తప్పింది. ఆ టార్పాలిన్ పట్ట లేకపోతే పెద్ద ప్రమాదమే సంభవించి ఉండేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై క్వారీలో పేలుడు పదార్థాలు పెడుతున్నట్లు కనీసం ముందస్తుగా హెచ్చరిక సైతం చేయకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. ఈ విషయమై రైతు వేట మల్లికార్జునతో పాటు రైతులు మాట్లాడుతూ గ్రామ సమీపంలోని క్వారీ ఎప్పటికైనా మా ప్రాణాలకు ముప్పుగా నిలిచిందని వెంటనే క్వారీ ఆపేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పటికైనా తంబళ్లపల్లె మండల తహసీల్దార్ ఈ క్వారీ యాజమాన్యంపై చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో ఈ క్వారీ ద్వారా ప్రాణాపాయం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్సారైటీలో లో వన్ డే వర్కుషాప్

**ప్రొద్దుటూరు అర్బన్ , డిసెంబర్ 13, ప్రభాతవార్త :**



సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అడ్వాన్స్డ్ సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ప్రాక్టీసెస్ అండ్ ఆర్కిటెక్టర్" అనే అంశము పై బి.టెక్ సి.ఎస్.ఈ విద్యార్థులకు సి.ఎస్.ఈ డిపార్టుమెంట్ ఐ.ఎస్.టి.ఈ స్టూడెంట్ చాప్టర్ కింద సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ సీమెన్స్ టెక్నాలజీ మరియు సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు ఏ. యుగంధర్ రెడ్డిచే ఒకరోజు వర్కుషాప్ నిర్వహించారు. వర్కుషాప్ లో భాగంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ సర్వీస్ డిస్కవరీ, లోడ్ బ్యాలెన్సింగ్, ఏపిఐ గేట్వే, ఫాల్ట్ టాలరెన్స్ మరియు డిస్ట్రిబ్యూషన్లో ఉపయోగపడే స్ప్రింగ్ బూట్తో మైక్రోసర్వీసెస్ ఆర్కిటెక్టర్లను వంటి ఆధునిక అనువర్తనాల్లో డిజైన్ నమూనాల గురించి కూడా ఆయన వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి మాట్లాడుతూ అధునాతన సాఫ్ట్వేర్ డెవలప్ మెంట్ ఆర్కిటెక్టర్ పాత్ర మరియు సాఫ్ట్వేర్ పరిశ్రమలలో వాటి ప్రాముఖ్యత గురించి స్ఫూర్తిదాయకమైన కీలకోపన్యాసం చేశారు. సి.ఎస్.ఈ హెచ్. ఓడి డాక్టర్ వై సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ వర్కుషాప్ వలన డిజైన్ నమూనాలను ఉపయోగించి మాడ్యులర్, పునర్వినియోగపరచదగిన మరియు పరీక్షించదగిన కోడ్ను ఎలా రూపొందించాలి మరియు అమలు చేయాలి కంటెయినరైజేషన్ యొక్క భావనలను మరియు సాంప్రదాయ వర్చువలైజేషన్ కంటే దాని ప్రయోజనాలను వివరించడానికి ఉపయోగపడుతుందని అన్నారు చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాడెంట్ వీరకళ్యాణ్ రెడ్డి లు విద్యార్థులు వర్కుషాప్ సద్వినియోగము చేసుకోవాలని అన్నారు. కార్యక్రమములో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వెంకటేశ్వర రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వి.సుబ్బారెడ్డి, అధ్యాపకులు సునీల్, డాక్టర్ రామసుబ్బారెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

## పోలీసులు అడ్డుపెట్టుకొని దద్దమ్మ రాజకీయాలు చేస్తున్నారు

**పులివెందుల, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**



పోలీసులను అద్దం పెట్టుకొని నీటి సంఘాల ఎన్నికలలో దద్దమ్మ రాజకీయాలు చేస్తున్నారని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. నీటి సంఘాల ఎన్నికల సందర్భంగా టిడిపి నాయకులు నో డ్యూవ్ సర్టిఫికెట్ ఇవ్వకుండా విఆర్ఓ లను అందుబాటులో లేకుండా చేశారన్నారు.ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తే గెలవలేమని ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని, ఈ విషయమై ఇదివరకే జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎన్నికలు సజావుగా నిర్వహించడం జరిగిందన్నారు.

## పులివెందుల నియోజక వర్గంలో నీటి యుద్ధాలు

**వేములలో నామినేషన్‌ను అడ్డుకున్న టిడిపి నేతలు**

**విలేకరులపై దాడులు, కెమేరాలు ధ్వంసం**

**తహశీల్దార్ కార్యాలయం కాడికి వెళ్లడానికి ప్రయత్నించిన ఎంపి**

**అరెస్ట్ చేసి ఇంటికి తరలించిన పోలీసులు**

**అన్ని మండలాలలో వైకాపాకు నో ఛాన్స్ అంటున్న తెదేపా**

**ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన అధినేత జగన్**



**పులివెందుల, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**

పులివెందుల నియోజవర్గంలో నీటి యుద్ధాలు ప్రారంభమ య్యాయి. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నీటి సంఘాల ఎన్నికలు పులివెందుల నియోజవర్గంలో ఘర్షణకు దారితీశాయి. దీనితో పులివెందుల నియోజక వర్గం అంతట టెన్షన్ వాతావరణం నెలకొంది. వేముల తాసిల్దార్ కార్యాలయానికి నామినేషన్ వేయడానికి వచ్చిన వైసిపి నాయకులను టిడిపి నేతలు అడ్డుకొని పన్ను చెల్లింపు పత్రాలను చించివేశారు. ఈ సంఘటనను కవరేజీ చేస్తున్న స్టాఫ్ రిపోర్టర్, కెమెరామెన్‌ను దాడి చేసి చితక బాదారు. అంతే కాకుండా వారి కెమెరాలను మొబైల్స్‌లను పగల కొట్టారు. విషయం తెలుసుకున్న కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష రెడ్డి వేముల పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి సంఘటనపై పిర్యాదు చేసిన అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి వెల్లడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి పులివెందులలోని వైసీపీ కార్యాలయానికి తరలించారు. అక్కడ హౌస్ అరెస్ట్ చేసి పోలీస్‌లు పహారా కాశారు. ఈ దాడిలో సాక్షి ప్రతినిధులు శ్రీనివాస్, రాము,రాజ రెడ్డిలు గాయపడ్డారు.

**సంఘటనలపై వైసిపి జిల్లా నాయకులు ఆరా :** కడప పార్లమెంటు సభ్యుడు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసిన విషయం తెలిసిన వెంటనే జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ మంత్రి అంజద్ భాష, కడప మేయర్ సురేష్ బాబు తదితర నాయకులతో పాటు పులివెందుల నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పులివెందుల లోని వైసీపీ కార్యాలయానికి చేరుకుని కడప ఎంపీ అవినాష్ రెడ్డితో సుదీర్ఘ చర్చలు నిర్వహించారు. తదుపరి కార్యాచరణపై చర్చించినట్టు సమాచారం. అలాగే వైసిపి రైతు ధర్నా పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా పలువురి వైసిపి నాయకులను పోలీసులు హౌస్ చేయడం జరిగింది. దీనిపై కూడా ఆరా తీసినట్టు సమాచారం. ఈ ఘటనపై న్యాయపోరాటం చేయడానికి సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది.

**అన్ని మండలాలలోనూ వైకాపా వారికి నో ఛాన్స్ :**

పులివెందుల వేంపల్లి, తొండూరు, వేముల తదితర అన్ని మండలాలలో వైకాపా వారికి నామినేషన్ వేసే అవకాశం ఇవ్వకుండా ఎక్కడికి అక్కడ తెదేపా నేతలు అడ్డుకున్నారు. ప్రతి తాసిల్దార్ కార్యాలయం వద్ద అన్ని మండలాలలో పోలీసులు భారీ ఎత్తున భద్రత ఏర్పాటు చేశారు. తెదేపా వారు తప్ప మిగిలిన వారు ఎవరు కూడా నామినేషన్ వేసేందుకు అవకాశం లేకుండా పోయింది.

నీటి సంఘాల ఎన్నికల నేపథ్యంలో అన్ని మండలాలలో ముఖ్య నాయకులందరినీ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. వేంపల్లిలో సతీష్ రెడ్డి, జడ్పిటిసి రవి కుమార్ రెడ్డి తదితర అన్ని మండలాలలోనీ ముఖ్యులను అరెస్టు చేశారు.

**ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన అధినేత జగన్..**

నీటి సంఘాలు ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా తెదేపవారు వైకాప వారిని అడ్డుకొని ఘర్షణలకు పాల్పడుతుండంతో వైకాపా కార్యకర్తల సంక్షేమం కొరకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగలేదని అటువంటి ఎన్నికలను వైకాపా ప్రోత్సహించదని అందుకే ఎన్నికల నుంచి బహిష్కరిస్తున్నట్లు వైఖాపు అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఎన్నికల్లో ఎవరు కూడా వైకాపా వారు పాల్గొన వద్దని పార్టీ అధిష్టానం సందేశం పంపించింది.

## ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిపై సిఎం ఫేసికి ఫిర్యాదు చేసిన ల్యాబ్‌టెక్నీషియన్

**ప్రభుత్వం స్పందించి విచారణ అధికారిగా అన్నమయ్య జిల్లా డిఎంహెచ్ఓ**

**నిమ్మనపల్లె, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నిమ్మనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే ల్యాబ్ టెక్నీషియన్ నాగేంద్రబాబు తమను వైద్యాధికారి విధులకు హాజరు కానివ్వడం లేదని హాజరు రిజిష్టర్‌లో సంతకాలు చేయించుకోనీవడం లేదని, ఎఫ్ఆర్ఎస్ కట్ చేశారని, తమను సరెండర్ చేశారని, బిల్లులు పెట్టడం లేదని ఈ విషయాలపై జిల్లా అధికారులకు పలుమార్లు విన్నవించినా ప్రయోజనం లేకపోవడంతో ల్యాబ్‌టెక్నీషియన్ నాగేంద్రబాబు సిఎం ఫేసీకి ఫిర్యాదుచేసుకొన్నారని ప్రభుత్వం స్పందించ సిఎం ఫేసి నుంచి అన్నమయ్యజిల్లా డిఎంహెచ్ఓను విచారణ అధికారిగా ప్రభుత్వం నియమించడంతో డిఎంహెచ్ఓ కొండప్ప శుక్రవారం నిమ్మనపల్లె ప్రభుత్వాసుపత్రిలో వైద్యాధికారిణి, ల్యాబ్ టెక్నిషియన్‌ను విడివిడిగా విచారించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ నివేధికలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామని ఆయన తెలిపారు.



విచారణ చేస్తున్న దృశ్యం


## ప్రతి ఒక్కరికి గూడు

4వ పేజీలో


## పట్టణ అభివృద్ధిపై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే

**ప్రొద్దుటూరు డిసెంబర్ 13 ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి మున్సిపల్ అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఐదు ప్రధాన కాలువల యందు భవిష్యత్తులో కార్పొరేషన్ అవసరాలకు అనుగుణంగా డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయాలని సంబంధిత కన్సల్టెన్సీని ఆదేశించారు పోలవరం లోని మున్సిపల్ లేఅవుట్ అభివృద్ధి చేస్తూ వేలంపాట ద్వారా విక్రయించాల్సిందిగా ఆదేశించారు పట్టణంలోని ఐదు ప్రధాన కాలువలు మదూరు కాలువ కొత్తపల్లి కాలువ ప్రొద్దుటూరు ఛానల్ 1 ప్రొద్దుటూరు ఛానల్ 2 దొరసానిపల్లె ఛానల్ పై ఉన్నటువంటి మార్కింగ్ వేసి తొలగించవలసిందిగా ఆయన ఆదేశించారు. అంతేకాకుండా పట్టణంలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు పట్టణ ప్రణాళిక అధికారులు మరియు కన్సల్టెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల షాపుల పైన విజిలెన్స్ అధికారుల దాడులు

**ఖాజీపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**



ఖాజీపేటలోని ఎరువుల దుకాణాలపై జిల్లా విజిలెన్స్ వ్యవసాయ శాఖ మరియు లీగల్ మెటాలజీ వారు సంయుక్తంగా శుక్రవారం దాడులు నిర్వహించారు. యూరియా బస్తాలను సూచించిన ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్ముతున్న గణేష్ ఫెర్టిలైజర్స్ మరియు వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ షాపుల పైన దాడులు చేసి వారిపైన కేసులు నమోదు చేశామన్నారు. అంతేకాకుండా వారు తమ దుకాణాలలో ఎరువుల బస్తాల తూకం కూడ తక్కువగా ఉన్న కారణంగా రెండు కేసులు నమోదు చేసి మొత్తంగా లక్ష రూపాయల జరిమాన విధించారు. ఈ సంధర్భంగా వ్యవసాయ అధికారిణి నాగార్చన మాట్లాడుతూ ఎరువుల బస్తాలపైన అధిక ధరలు వసూలు చేసినా ఎరువుల బస్తా తూకంలో తేడాలు గమనించిన మాకు ఫిర్యాదు చేయాలని రైతులకి సూచించారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఏఓ బాలగంగారెడ్డి మరియు లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి పట్టని అన్నదాతల ఆక్రందన

- రైతన్నకు న్యాయం జరిగేదాకా పోరాటం ఆగదు
- ప్రజలను నిలువునా ముంచిన ప్రభుత్వం
- చంద్రబాబు సూపర్‌సిక్స్ అట్టర్‌ఫ్లాప్
- కదంతొక్కిన కార్యకర్తలు, నాయకులు






**రాయచోటి డిసెంబర్ 13 ప్రభాతవార్త**

అన్నదాతను దగా చేస్తున్న కూటమి సర్కారు వైఖరిని నిరసిస్తూ వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుమేరకు శుక్రవారం రాయచోటిలో నిర్వహించిన రైతు పోరుబాటలో కర్షకులు, వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు కదం తొక్కారు. కలెక్టరేట్ గేట్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు రైతులు ర్యాలీ చేపట్టారు. రైతులకు పెట్టుబడి సాయం రూ 20 వేలు విడుదల చేయాలని, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఉచిత పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేయాలని పెద్దఎత్తున నినాదాలతో కలెక్టరేట్ హోరెత్తింది. రైతు సమస్యలపై కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్‌కు వైఎస్ఆర్‌సిపి నేతలు వినతిపత్రం సమర్పించారు. రైతులకు అండగా తరలి వచ్చిన వైయస్‌ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు. కలెక్టరేట్ వద్ద నిర్వహించిన నిరసనలు మిన్నంటాయి. కూటమి ప్రభుత్వానికి అన్నదాతల ఆక్రందన కనపడలేదా అని ప్రశించారు. ప్రజల గళమై ప్రజల తరపున అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ సిపి శ్రేణులు సమరదలమయ్యారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాధ రెడ్డి,తంబల్లపల్లె ఎంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి,మాజీ ఎంఎల్ఏలు కొరముట్ల శ్రీనివాసులు,చింతల రామచంద్రా రెడ్డి,మదనపల్లె ఇంచార్జి నిస్సార్ అహమ్మద్, రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మదనపల్లె మున్సిపల్ చైర్మన్ మనూజ లతో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు

చంద్రబాబు చెప్పిన ష్యూరిటీ ఏమో గానీ ప్రజలపై బాదుడు మాత్రం గ్యారెంటీ అయిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడి కోట శ్రీకాంత్ రెడ్డి ఎద్దేవాచేశారు. రైతులకు రైతు భరోసా క్రింద పెట్టుబడి సాయంగా రూ 20 వేలు ఇస్తామన్న చంద్రబాబు దాని గురించి ఆలోచన చేయడం లేదన్నారు. ఉచిత పంటల బీమా పథకానికి మంగళం పాడారని, పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.

రైతు గోడును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టించుకోవడం లేదని రాజంపేట ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాథరెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలను ఇచ్చి, పబ్బం గడుపుకుని, ఇప్పుడు ప్రజలను నిలువునా ముంచేసిందన్నారు. రైతన్నకు వైఎస్ఆర్ సిపి బాసటగా నిలుస్తుందన్నారు.

చంద్రబాబు నాయుడు అప్పుడు కానీ,ఇప్పుడు కానీ రైతు వ్యతిరేఖి నని తంబల్లపల్లె ఎంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారక నాథ రెడ్డి అన్నారు. కరవు మండలాలను ప్రకటనలతోనే సరిపెట్టారని,కరవు రైతులకు ఏమి మేలు చేయలేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అన్నింట్లో విఫలమయిందని మాజీ ఎంఎల్ఏ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. వైఎస్ఆర్ సిపి హయాంలో రైతులకు బాగా గౌరవం ఉండేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ఆరు నెలల పాలనాలోనే చంద్రబాబు విస్వాసం కోల్పోయారని పీలేరు మాజీ ఎంఎల్ఏ చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మదనపల్లె ఇంచార్జి నిస్సార్ అహమ్మద్, రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మదనపల్లె మున్సిపల్ చైర్మన్ మనూజలు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో పంటంతా నష్టం

**రైతులను కలవరపెడుతున్న అల్పపీడనం**



**రామసముద్రం, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**

ముసురువానతో పంటంతా నేలకొరిగి నష్టం వాటిల్లుతోందని మండలంలోని రైతులు వాపోతున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి వర్షానికి తడిసిన దాన్యాన్ని ఎండబెట్టుకునేలోపు మరో అల్పపీడనం ముంచుకొచ్చింది. చేతికొచ్చిన పంట తడిచి ముద్దవుతుంటే చూసి కరవరపడుతున్నారు. పెంగల్ తుఫాన్‌తో మండలంలో వరి, టమోటా, కొత్తిమీర పంటలు నాశనం అయ్యాయని, ఇంతలోనే మరో అల్పపీడనం గురువారం నుంచి చిరుజల్లులు పడుతున్నాయి. దీంతో మరో రెండు రోజులు వర్షాలు ముసురువానతో పంటలు పాడై పోతాయని ఆందోళన చెందుతున్నారు. తుఫాన్ రావడంతో రైతులు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన చెందుతున్నారు.

# పోలి చెరువుకు జలకళ.. అర్ధం నిండిన చెరువు ... ఆనందంలో రైతులు

**రాజంపేట, డిశంబర్,13, ప్రభాతవార్త**

రాజంపేట పట్టణాన్ని ఆనుకుని ఉన్న ఈ ప్రాంతంలో అతి పెద్ద చెరువు అయినా పోలి చెరువుకు జలకళ వచ్చింది. గత గురువారం కురిసిన భారీ వర్షానికి చెరువుకు నీరందించే పుల్లం గేరుతోపాటు వాగులు వంకలుబాగా ప్రవహించాయి. దీంతో శుక్రవారం ఉదయానికి పోలి చెరువు అర్ధం నిండింది. దీంతో రైతులో ఆనందం కలిగింది.ఇంకా వర్షాలు ఉండటంతో పోలిచెరువు నిండాలని స్థానిక ప్రజలు, రైతులు అన్ని ప్రాంతాల వారు కోరుకుంటున్నారు. ఈ చెరువు నిండితే రాజంపేట పేట, పుల్లంపేట, పెనగలూరు మండలాల వారికి భూగర్భ జలాలు పెరిగి తాగునీటి కానీ, సాగునీటికి కానీ రెండు సంవత్సరాల పాటు ఇబ్బంది ఉండదు. అందువల్లనే ఈ ప్రాంతాల వారు ప్రతి సంవత్సరం కాకపోయినా రెండు సంవత్సరాల కు ఒకసారైనా పోలి చెరువు నిండాలని కోరుకుంటున్నారు. సాధారణంగా ఈ ప్రాంతంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి అత్యంత భారీ వరదలు వస్తాయి. అప్పుడు చెరువు నిండడం ఖాయం. కానీ రెండు సంవత్సరాలకు ఒకసారి చెరువు నిండితే మంచిదనిరైతులు, ప్రజలు కోరుకుంటుంటారు. ఇక ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఉదయం నుంచి పొగ మంచు కప్పి ఉంది. కొద్ది దూరంలో ఉన్న వాహనాలు గాని కొండలు గాని భవనాలు కానీ కనిపించడం లేదు. సాధారణంగా చలికాలంలో పొగ మంచు రావడం మామూలే ప్రకృతిని ఎవరు ఆపలేరు. ఈరోజు మరల వర్షాలు కురిసే అవకాశం ఉంది. గత గురువారం కోడూరు, ఓబులవారిపల్లె, తిరుపతి తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశా యి. రాజంపేటలో కూడా ఒక మోస్తరు వర్షం కురిసింది. ఇటీవల కురిసిన వర్షాలకు 40 శాతం నీరు చేరిన పోలి చెరువు గత గురువారం కురిసిన వర్షాలకు 50 శాతం పైన నీరు చేరడం ఆనందదాయకంగా వుందని స్థానిక ప్రజలు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాజంపేట పట్టణాన్ని ఆనుకుని ఉన్న ఈ ప్రాంతంలో అతి పెద్ద చెరువు అయినా పోలి చెరువు ఈరోజు ఉదయానికి అర్ధం నిండింది. ఇంకా వర్షాలు ఉండటంతో పోలిచెరువు నిండాలని స్థానిక ప్రజలు రైతులు అన్ని వర్గాల వారు కోరుకుం



టున్నారు. ఈ చెరువు నిండితే రాజంపేట పేట, పుల్లంపేట, పెనగలూరు మండలాల వారికి భూగర్భ జలాలు పెరిగి తాగునీటి కానీ సాగునీటికి కానీ రెండు సంవత్సరాల పాటు ఇబ్బంది ఉండదు. ఇందువల్లనే ఈ ప్రాంతాల వారు ప్రతి సంవత్సరం కాకపోయినా రెండు సంవత్సరాల కు ఒకసారైనా పోలి చెరువు నిండాలని కోరుకుంటున్నారు. సాధారణంగా ఈ ప్రాంతంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి అత్యంత భారీ వరదలు వస్తాయి. అప్పుడు చెరువు నిండడం ఖాయం. కానీ రెండు సంవత్సరాలకు ఒకసారి చెరువు నిండితే మంచిదని కోరుకుంటుంటారు. ఇక ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఉదయం నుంచి పొగ మంచు కప్పి ఉంది. కొద్ది దూరంలో ఉన్న వాహనాలు గాని కొండలు గాని భవనాలు కానీ కనిపించడం లేదు. సాధారణంగా చలికాలంలో పొగ మంచు రావడం మామూలే ప్రకృతిని ఎవరు ఆపలేరు. ఈరోజు మరల వర్షాలు కురిసే అవకాశం ఉంది. నిన్నటిది కోడూరు, ఓబులవారిపల్లె, తిరుపతి తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసాయి. రాజంపేటలో కూడా ఒక మోస్తరు వర్షం కురిసింది. ఇటీవల కురిసిన వర్షాలకు 40 శాతం నీరు చేరిన పోలి చెరువు ఈరోజు 50 శాతం పైన నీరు చేరడం ఆనందదాయకుని స్థానిక ప్రజలు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## నేడే లోక్ అదాలత్

**వాల్మీకిపురం, నవంబరు 13 ప్రభాతవార్తః**

స్థానిక జూనియర్ సివిల్‌కోర్టు ఆవరణంలో నేడు శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు జడ్జి గురు అరవింద్ తెలిపారు. శుక్రవారం జడ్జి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాజీ రాబడిన కేసులు అన్ని రకాల సివిల్ కేసులు, బ్యాంకు కేసులు , చెక్ బౌన్స్ కేసులు, రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ చక్కటి వేదిక అన్నారు. దీర్ఘకాలిక కేసులతో బాధపడుతున్న కక్షిదారులు లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని వివిధ కేసుల నుంచి ఉపసమనం పొందాలని జడ్జి తెలిపారు. ఈ అవకాశాన్ని కోర్టు పరిధిలోని కక్షిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని జడ్జి కోరారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

**కేవి.పల్లె, డిసెంబరు 13 ప్రభాతవార్తః**



బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని ఎంపీడీఓ సుధాకర్ బాబు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం కిషోరవికాసం కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు , పరిశుభ్రత , సంపూర్ణ ఆహారం గురించి వివరించారు. అనంతరం బాల్య వివాహాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అన్నపూర్ణ, భారతి, శంకరమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను విస్తతంగా చేపట్టాలి

**పీలేరు, నవంబరు 13 ప్రభాతవార్తః**



స్థానిక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాలకు పారిశుద్ధ్య పనులను విస్తతంగా చేపట్టాలని సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని మురుగునీటి కాలువలు శుభ్రం చేయాలని పైపులైన్లు, లీకేజీలు, గేటువాళ్ల మరమ్మతులు చేసి తాగు నీరు కలుషితం కాకుండా చూడాలని, ప్రజలకు అంటువ్యాదులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ స్తంభాల విషయంలో జాగ్రత్తలు వహించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు విక్టరి వెంకటరమణారెడ్డి, శ్రీనాధరెడ్డి, సాంబశివారెడ్డి, పరమేష్, ఆబిద్, ఖాదర్, సచిన్, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై దాడిని ఖండించిన వైకాపా నేతలు

**ఖాజీపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**

వేములలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం అని, పోలీసులు ఏకపక్ష ధోరణితో ప్రభుత్వానికి తొత్తులుగా పనిచేస్తున్నారని ఖాజీపేట మండల వైకాపా నేతలు దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి, రాఘవరెడ్డిలు విమర్శించారు. శుక్రవారం నాడు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం సాగునీటి ఎన్నికలని చిత్తశుద్ధితో నిర్వహించలేక ప్రతిపక్ష పార్టీ వారిని ఇబ్బందులకు గురిచేస్తూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల ఏకగ్రీవ ఎన్నిక కోసం అన్ని దొడ్డిదారుల్ని ఎంచుకుందని అందులో భాగంగా వేములలో అప్రజాస్వామికంగా ఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేశారని, రిపోర్టర్ శ్రీనివాస్, కెమెరా మెన్ రాము, పేపర్ రిపోర్టర్ రాజారెడ్డిపై టీడీపీ నేతల దాడి దుర్మార్గపు చర్య అని విమర్శించారు. సమావేశంలో ఖాజీపేట మండల వైకాపా నాయకులు దుగ్గిరెడ్డి బసన్నగారి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలి

**దువ్వూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**



గ్రామాల్లోని మహిళలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే మంచి పౌష్టికాహారం తీసుకోవాలని దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీఎస్ఓ విజయ కుమారి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ఆరోగ్య సిబ్బందికి శిక్షణా కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ శిక్షణలో ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య పరంగ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటికి పరిష్కారాలు అలాగే గర్భవతులకు వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్న వైద్య సేవలను గురించి వివరించారు. ఈ శిక్షణలో ఎంపీడీఓ రామకృష్ణ, ఏఈ శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కిశోర్ వికాస్ కార్యక్రమం విజయవంతం

**కలికిరి, డిసెంబరు 13, ప్రభాతవార్త:**



ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం వాల్మీకిపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిని భారతి ఆధ్వర్యంలో జరిగిన కిశోర్ వికాస్ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో భానుమూర్తిరావు, సీడీపీవో భారతి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమంప్రారంభించారు. ఈ సందర్భంగా సీడీపీవో భారతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని 2017లో ప్రారంభించి అ మలు చేస్తున్నట్లు సీడీపీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బాలికల వి ద్య, పౌష్టికాహారం, బాల్యవివాహాలు ఇలా పలు అంశాలపై బాలికలను, వారి తల్లిదండ్రులను చైతన్యపరిచేలా కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీవో భానుమూర్తిరావు మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా బాలికల తల్లిదండ్రులను, బాలికలను చైతన్యపరచాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం కిశోర్ వికాస్ కార్యక్రమంపై సీడీపీవో విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మేడికుర్తి వైద్యాధికారిని కావ్యగంధ, వెలుగు ఏపీఎం దేవసేన, ఐసీడీఎస్ సిబ్బంది, మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుంధతి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**కలికిరి, డిసెంబరు 13, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం రైతులు, ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను గ్రామీణ ప్రాంతాల్లో సద్వినియోగం చేసుకోవాలని కలికిరి మండలం తహసీల్దార్ మహేశ్వరీభాయ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గుండ్లూరు గ్రామ పంచాయతీలో తహసీల్దార్ మహేశ్వరీభాయ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు స్థానిక సర్పంచ్ సైఫుల్లా ముఖ్య అతిథిగా హాజరై అధ్యక్షత వహించారు. పంచాయతీలోని గ్రామాల నుంచి రైతులు, ప్రజలు, మహిళలు హాజరై రెవెన్యూ సమస్యలపై తహసీల్దార్‌కు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులు, ప్రజలు రెవెన్యూ సమస్యలపై పలు ఇబ్బందులు పడేవారన్నారు. వాటిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గుర్తించి రైతులు, ప్రజల సమస్యలను గ్రామాల్లోకే అధికారులు వెళ్లి పరిష్కరించేలా ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహించే విధంగా సీఎం ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. శుక్రవారం గుండ్లూరులో పలు సమస్యలపై తహసీల్దార్ అర్జీలు స్వీకరించి పలు సమస్యలను అప్పటికప్పుడే ప్రజల సమక్షంలో పరిష్కరించారు. ఈ సదస్సులో 61 అర్జీలు రావడం జరిగిందన్నారు. ఈ అర్జీలన్నింటినీ ఆన్‌లైన్ చేసి వాటిని పరిష్కరించడం జరుగుతుందని రైతులు, ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం నోడల్ అధికారి జయప్రకాష్, స్థానిక సర్పంచ్ సైఫుల్లా, నాయకులు ఆర్.భాస్కర్‌రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## హౌసింగ్ ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలి

**కలికిరి, డిసెంబరు 13, ప్రభాతవార్త:**



హౌసింగ్ ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీవో భానుమూర్తిరావు లబ్ధిదారులకు సూచించారు. శుక్రవారం కలికిరి–మదనపల్లి రోడ్డు మార్గంలో ఉన్న హౌసింగ్ లేఅవుట్‌ను ఎంపీడీవో భానుమూర్తిరావు, హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్‌రెడ్డిలు సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈనెల చివరిలోగా ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. ఇంటి నిర్మాణ పనులు చేపట్టలేని వారికి ఉపాధి హామీ పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఈనెల ఆఖరులో ఇంటి నిర్మాణాలు పూర్తి చేయకపోతే నిర్మాణ పనులు రద్దు చేయడంతో జరుగుతుందన్నారు. లబ్ధిదారులకు ఏమైనా సమస్యలుంటే హౌసింగ్ అధికారులను సంప్రదించాలని ఎంపీడీవో పేర్కొన్నారు. ఇంటి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేస్తే ప్రభుత్వం వెంటనే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

## లొంగిపోయిన నిందితులు

**ఓబులవారిపల్లె, డిసెంబరు 13, ప్రభాతవార్త:**



ఈనెల 6వ తేదీ జరిగిన వృద్దుడు వికలాంగుడు గుట్ట ఆంజనేయులు హత్య కేసులో బాలిక తండ్రి ఆంజనేయప్రసాద్ కువైట్ నుంచి వచ్చి ఆయన భార్య చంద్రకళ సహకరించిన సింహాద్రి పోలీసులు లొంగిపోయారు. శుక్రవారం ఉదయం ఓబులవారిపల్లె మండలం మంగంపల్లి క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి హత్యకకు ఉపయోగించిన వాటిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు పంపినట్లు రాజంపేట డీఎస్పీ సుధాకర్ తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఓబులవారిపల్లి మండలం కొత్త మంగంపేట పదో వీధిలో కాపురం ఉంటున్న గుట్టా ఆంజనేయులు కుటుంబీకులకు నిందితుడు ఆంజనేయ ప్రసాద్ కుటుంబ సభ్యులకు వ్యక్తిగత గొడవలు ఉండడంతో వారి కుమార్తెను వారి అత్త రత్తమ్మ సంరక్షణ ఉండడంతో ఆమె కుడా కువైట్‌కి వెళ్లిపోవడంతో వారి మరదలైన లక్ష్మీ ఇంటి వద్ద పాపను ఉంచడం వల్ల పలు సమస్యలు తలెత్తాయని ముఖ్యంగా వారి కుటుంబ తగాదాలతో గుట్ట ఆంజనేయులు విచారణలో తేలిందని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మహేష్, పోలీసులు పాల్గొన్నారు.

## మంగంపేటలో రెవెన్యూ సదస్సు

**ఓబులవారిపల్లె, డిసెంబరు 13, ప్రభాతవార్త:**

ఓబులవారిపల్లె మండలం మంగంపేట గ్రామంలో శుక్రవారం సర్పంచ్ సుధాకర్ అధ్యక్షతన తహసీల్దార్ శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం ప్రజా సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించిందని ప్రజలు వారి వారి సమస్యలను ఈ సదస్సు ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. వెనక వచ్చాయని వృద్దాప్య పింఛన్లు ఆధార్ కార్డు భూ సమస్యలు పక్కా గృహాలు తదితర సమస్యలపై వినతులు అందాయన్నారు. వాటిని శాఖాపరమైన అధికారులకు పంపి త్వరగా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్, మండల సర్వే నాగలక్ష్మి, కూటమి నాయకులు చలపతి, గల్లా నారాయణ, పంచాయతీ సర్వేయర్ గురుసాయి, వీఆర్వో భాస్కర్, హరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఫిర్యాదు పరిష్కారం చేస్తాం

**సిద్దవటం, డిసెంబరు 13, ప్రభాతవార్త:**

రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సు గ్రామసభలు జరుగుతున్నాయని ఇన్‌ఛార్జి మండల తహసీల్దార్ మాధవీలత అన్నారు. సిద్దవటం మండలంలోని టక్కోలి గ్రామ సచివాలయంలో శుక్రవారం రెవెన్యూ గ్రామ సభ నిర్వహించి రైతుల భూ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. రైతు ఆండ్లూరి సుబ్బరామిరెడ్డి సర్వే నెంబర్ 440/1 పొలంలో 3 ఎకరాలు నా అనుభవంలో గత 7 సంవత్సరాల నుంచి ఉందని కొంత మంది గత వైసీపీ ప్రభుత్వంలో నా పొలాన్ని అన్యాక్రాంతం చేశారని సమస్య పరిష్కరించాలని రైతు ఫిర్యాదు చేశారు. సఉబ్బరామిరెడ్డి మాట్లాడుతూ నా 3 ఎకరాల పొలంలో వైకాపా వారు మామిడి చెట్లు మరియు ముల్లకంచె వేశారు. వాటిని తొలగించమని ఈనెల 9వ తేదీ గ్రీవెన్స్‌డేలో వినతిపత్రం అందించానని తెలిపారు. సమస్యను పరిష్కరించి న్యాయం చేయమని ఆయన కోరారు. ఇన్‌ఛార్జి మండల తహసీల్దార్ మాధవీలత మాట్లాడుతూ రైతు భూ సమస్యలు పరిష్కరించాలని 23 అర్జీలు వచ్చాయని పరిశీలించి 45 రోజుల్లోపు పరిష్కారం చేస్తామని ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ సమావేశం

**సిద్దవటం, డిసెంబరు 13, ప్రభాతవార్త:**



బెటాలియన్‌లో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ సమావేశం శుక్రవారం పోలీసు పటాలం పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి పిల్లల తల్లిదండ్రుల అభిప్రాయ సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూలు కమిటీ చైర్మన్ హరికృష్ణయ్య శుక్రవారం మాట్లాడుతూ పాఠశాలలో మెనూ నాణ్యతా లోపం గుర్తించి పిల్లల తల్లిదండ్రుల అభిప్రాయ సేకరణ తీసుకున్నామని ఇటీవల అధికారులు పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతాలోపం ఉన్నట్లు గుర్తించి నోటీసులు కూడా జారీ చేశారని ఈ సమావేశానికి పిల్లల తల్లిదండ్రులు 16 మంది హాజరయ్యారని అందులో 14 మంది వంట ఏజెన్సీ మార్చాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. వంట ఏజెన్సీ విషయమై స్కూలు హెచ్ఎం నాగమునిరెడ్డి వివరణ కోరగా వంట ఏజెన్సీ వారికి ఈ విషయం తెలియపరిచి వారి దగ్గర నుంచి నివేదిక తీసుకుంటామని ఆయన అన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించాలి

**సిద్దవటం, డిసెంబరు 13, ప్రభాతవార్త:**



గ్రామ పంచాయతీ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని డీఎల్‌పీవో విజయభాస్కర్ తెలిపారు. శుక్రవారం స్థానిక, మండలాభివృద్ధి కార్యాలయం, సభాభవనంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో, మొహతాజ్, యాస్మిన్ అధ్యక్షతన మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు సర్పంచులకు 2వ రోజు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, గ్రామాభివృద్ధికి కృషి చేసి స్థానికంగా లభించే వనరులను సద్వినియోగం చేసుకోవాలని, గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. 2 రోజుల పాటు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో మీలో నైపుణ్యత పెంచి గ్రామాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పెట్టాలని సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు గ్రామాల్లో సాధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో మొహతాజ్ యాస్మిన్, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కోసువారిపల్లె స్మశాన వాటికకు స్థలం చూపండి

**తంబళ్లపల్లె, డిసెంబరు 13, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెకు స్మశాన వాటికకు ప్రభుత్వం స్థలం చూపాలని స్థానిక ప్రజలు అధికారులను కోరారు. శుక్రవారం కోసువారిపల్లెలో తహసీల్దార్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన రెవెన్యూ సదస్సులో 42 ఫిర్యాదులు వచ్చాయి. భూములు సర్వేలు, వ్యవసాయ పొలాలకు దారి చూపాలని 37 మంది రైతులు తమ భూములను రెవెన్యూ రికార్డులలో నమోదు చేయాలని వినతిపత్రాలు సమర్పించారు. ఈ సమస్యల పరిష్కారానికి సంబంధిత రెవెన్యూ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పరిష్కారానికి సహకరిస్తారని తహసీల్దార్ తెలిపారు. రెవెన్యూ సదస్సు ద్వారా రైతులు తమ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పరిష్కరించుకోవాలని తహసీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జోగేంద్ర, సబ్ రిజిస్ట్రార్ మురళీకృష్ణారెడ్డి, డీటీ రవీంద్ర, ఆర్ఐ ముద్దుకృష్ణ, సర్వేయర్ నరేంద్ర, దేవాదాయశాఖ రికార్డు అసిస్టెంట్ కొండకిట్ట, ఫారెస్ట్ అధికారి రామరాజు, వీఆర్వో రాజగోపాల్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం

**తంబళ్లపల్లె, డిసెంబరు 13, ప్రభాతవార్త:**

సాగునీటి సంఘాల ఎన్నికల ప్రధాన అధికారి సురేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని 11 సాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు ఎంపీడీవో ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఆయా సాగునీటి ఎన్నిక ప్రక్రియలో ఎన్నికల అధికారులు, ఎన్నికల సిబ్బంది సారథ్యంలో ఉదయం 8 గంటలకు సర్వసభ్య సమావేశం 9కి ఎన్నికల కేంద్రానికి సభ్యులను అనుమతి, 9.45కు సాగునీటలి వాడకంపై సంఘాల ఉద్దేశంపై అవగాహన, 9.50కి ఏకాభిప్రాయం లేకపోతే చేతులు ఎత్తడం లేదా ఓటింగ్ స్లిప్‌కు అనుమతి, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ల తుది జాబితా ప్రకటన, 10.30 నుంచి 12.30కి ఎన్నికల ప్రక్రియ నిర్వహణ, 1కి ఓట్ల లెక్కింపు ఫలితాల ప్రకటన, 3 నుంచి 5 గంటల వరకు సాగునీటి సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికల ప్రక్రియతో ముగింపు జరుగుతుందని విలేకరులకు తెలిపారు.

## జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి

**తంబళ్లపల్లె, డిసెంబరు 13, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె శ్రీటీఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో ప్రతి నెలా జరిగే జాబ్ మేళాలో నిరుద్యోగులు పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని ట్రైనింగ్ ఆఫీసర్ నాగరాజు కోరారు. శుక్రవారం ఐటీఐలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ డిస్ట్రిక్ట్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో 15 మంది హాజరు కాగా అందులో 6 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్థులకు రూ.12వేల నుంచి రూ.18వేలు వరకు వివిధ కంపెనీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ సిబ్బంది అశోక్, సురేంద్రబాబు, రమణారెడ్డి, వరప్రసాద్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ చౌడయ్య, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## చలంపాలెం గుడిలో చోరీ

**ఓబులవారిపల్లె, డిసెంబరు 13, ప్రభాతవార్త:**

ఓబులవారిపల్లె మండలం చలంపాలెం గ్రామంలో శుక్రవారం అంకాలమ్మ గుడిలో హుండీ పగలగొట్టి నగదును గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు ఓబులవారిపల్లె ఎస్సై మహేష్ తెలిపారు. రాత్రి వేళల్లో మందుకు బానిసై ఇలాంటి చోరీలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నామని ఇలాంటి చోరీలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల కాలంలో పలుచోట్ల ఇళ్లలో, దేవాలయాలలో చోరీలు జరుగుతున్నాయని ఇవి జరగకుండా రాత్రివేళల్లో గస్తీలు తిరిగి చోరీలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

## దుండగులను కఠినంగా శిక్షించాలి

**పెండ్లిమర్రి, డిసెంబరు 13, ప్రభాతవార్త:**



మండలంలోని కొత్తసంగటిపల్లె పంచాయతీ రేపల్లెలో రైతు కొప్పల వెంకట సుబ్బయ్య తన పొలంలో ఏర్పాటు చేసుకున్న ఎన్టీఆర్ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి శుక్రవారం ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ విగ్రహాన్ని గతంలో కమలాపురం తెదేపా ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి ఆవిష్కరించారని విగ్రహ ధ్వంసం ఘటన వెనక ఎవరున్నా వదిలే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. దుశ్చర్యకు పాల్పడిన దుండగులను గుర్తించి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఇదే స్థలంలో త్వరలో మరో భారీ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తి మృతి కేసు నమోదు

**రామసముద్రం, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**

మండలంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి తరుపతి రుయాలో చికిత్సలు పొందుతున్న వెంకటరమణ గురువారం రాత్రి మృతిచెందినట్లు ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు. ఆదివారం పుంగనూరు మండలం నేతిగుంట్లపల్లె పంచాయితీ దిగువకాండపల్లెకు చెందిన వెంకటరమణ(66) సొంతపనిమీద ద్విచక్రవాహనంపై వెలుతుండగా రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించగా చికిత్సలు పొందుతూ మృతి చెందాడు. దీనిపై ఎస్ఐ వెంకటసుబ్బయ్య కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

## నేడే జాతీయ లోక్ అదాలత్

**కడప లీగల్, డిసెంబరు 13, ప్రభాతవార్త:**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో శనివారం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. జిల్లా వ్యాప్తంగా 20 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది. కడప 5, ప్రొద్దుటూరు 3, రాజంపేట 2, రాయచోటి 3, బద్వేలు 2, లక్కిరెడ్డిపల్లె, మైదుకూరు, జమ్మలమడుగు, పులివెందుల మరియు కమలాపురంలో ఒక్కొక్క బెంచీని ఏర్పాటు చేయడం జరిగింది. రాజంపేట 3వ అదనపు జిల్లా కోర్టుకు సంబంధించిన కేసులు కడప 4వ అదనపు జిల్లా కోర్టు బెంచ్ నందు జరుపడం జరుగుతుందన్నారు. నందలూరు కోర్టుకు సంబంధించిన కేసులో కడప మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు బెంచ్ నందు జరపబడును. రైల్వేకోడూరు కోర్టుకు సంబంధించిన కేసులు రాజంపేట ఎడియం కోర్టు బెంచ్ నందు జరపడం జరుగుతుంది. సిద్దవటం కోర్టుకు సంబంధించిన కేసులు బద్వేలు జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు బెంచ్‌లో జరగడం జరుగుతుంది. మరింత సమాచారం సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్స్ 08562-258622, 244622 నంబర్లను సంప్రదించవచ్చన్నారు. కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌లో తమ కేసులను రాజీ చేసుకొని సత్వర న్యాయం పొందచ్చును. న్యాయవాదులు, రెవెన్యూ అధికారులు, బ్యాంక్ అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులు, లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులు, చిట్‌ఫండ్ కంపెనీ ప్రతినిధులు, రవాణాశాఖాధికారులు, పోలీసు, ఇతర శాఖల అధికారులు జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాల్సిందిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జీ బాబాఫకృద్దీన్‌లు తెలిపారు.

## బ్రోకర్‌లే రైతుల భూములను అమ్మేస్తున్నారు

### ప్రెస్‌క్లబ్‌లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొండ్రెడ్డి ఆరోపణ

**మదనపల్లె, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**




పట్టణ సమీపంలోని అంగళ్ళులో పేద రైతుల భూములను బ్రోకర్లే మాయమాటలు చెప్పి అమ్మేస్తున్నారని టిడిపి రాష్ట్రకార్యదర్శి తంబళ్ళపల్లె కొండ్రెడ్డి ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కురబలకోట మండలం అంగళ్ళులో బ్రోకర్లు అమ్మేసిన భూములకు అండగా నిలబడితే తనపైనే అబండాలు వేస్తున్నారని, రైతులు కోల్పోయిన భూములను తిరిగి ఇప్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్‌ల దృష్టికి తీసుకెలుతానన్నారు. వైకాపా ఐదేళ్ళ పాలనలో ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి అండ చూసుకొని బ్రోకర్లు ఇష్టారాజ్యంగా రైతుల భూములను అమ్మేశారన్నారు. రైతులు ఫిర్యాదు చేస్తే పోలీసులు, రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఐదేళ్ళలో అంగళ్ళులో భూకబ్జాలు ఎక్కువుగా జరిగాయన్నారు. అంగళ్ళు భూ కుంభకోణాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పోలీసులు, రెవెన్యూ అధికారులు వైకాపా మత్తులోనే ఉన్నారన్నారు. కొంతమంది టిడిపి నాయకులే లోలపల వైసిపి ఎమ్మెల్యేకు, బ్రోకర్లకు అండగా ఉంటూ తనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వీటిని పట్టించుకోకుండా పేదలకు అండగా ఉండి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానన్నారు. భూ ఆక్రమణ దారులు అధికారుల అండతో కబ్జాలకు పాల్పడితే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో భూ బాధితులు రవి, ఆంజినేయులు, మునిస్వామిరెడ్డి, టిడిపి నాయకులు నాగభూషణం, చంద్రారెడ్డి, రమణప్పలు పాల్గొన్నారు.

## పాత్రికేయుల దాడులపై సబ్‌కలెక్టర్‌కు వినతి

**మదనపల్లె, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**



పాత్రికేయులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని శుక్రవారం సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌కు ఏపియూడ్ల్యుజే ఆధ్వర్యంలో పాత్రికేయులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపి యుడబ్ల్యుజె రాష్ట్ర డిప్యూటి జనరల్ సెక్రటరీ బండపల్లి అక్కులప్ప, జిల్లా కార్యదర్శి ఎస్.వంశీధర్, పట్టణ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రమేష్‌రాయల్‌లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో పాత్రికేయులకు రక్షణ లేకుండా పోతోందన్నారు. కడప జిల్లాలోని పులివెందుల నియోజకవర్గం వేముల మండల కేంద్రంలో నీటి సంఘాల ఎన్నికల కవరేజ్‌కు వెళ్ళిన పాత్రికేయులు, మీడియా జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు జివి.శివారెడ్డి, కిరణ్ రాయల్, శ్రీనివాసగౌడ్, శ్రీనివాసులు, విజయ్, శ్రీధర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మకు ప్రత్యేక పూజలు

**రామసముద్రం, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**



అనమయ్య జిల్లా రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయితీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో వెలసిన మారెమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి పలురకా పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అధికసంఖ్యఓ భక్తులు తరలివచ్చి అమ్మవారికి భక్తి శ్రద్దలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకొన్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల రహితకు అందరూ కృషి చేయాలి

**కురబలకోట, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**

బాల్యవివాహాల నిర్మూళనకు అందరూ కృషిచేయాలని కురబలకోట ఎంపిడిఓ గంగయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంల ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిశోరి వికాసంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11నుంచి 18సంవత్సరాల పిల్లలందరూ సమాజంపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. వీరిపై తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ వయస్సులోనే యువత చెడుమార్గాల వైపు వెళ్ళే ప్రమాదం ఉందని వీరికి భవిష్యత్తుపై అవగాహన కల్పించాలన్నారు. చిన్నవయస్సులో వివాహాలు జరిగితే వచ్చే అనార్ధలు గురించి తెలుసుకోవాలన్నారు. పోర్డు డైరెక్టర్ లలితమ్మ, ఎంపిడిఓ, ఎంఈఓలు మాట్లాడుతూ 6నుంచి 18సంవత్సరాల వరకు పిల్లలకు చదువు చెప్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. బాల్యవివాహాల నిర్మూళనకు సమిష్టిగా కృషి చేద్దామన్నారు. కిశోరి బాలబాలకు ఆరోగ్య, పోషణ, లింగ సమానత్వం తదితర అంశాల గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాసులు, ఎంఈఓ ద్వారకనాథ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్వేత, వేల్ఫేర్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## త్రాగిన మత్తులో సైకో వీరంగం

**గుర్రంకొండ, డిశెంబర్ 13, ప్రభాతవార్త**



త్రాగిన మత్తులో సైకో వీరంగంతో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా ఒకరికి కాళ్ళు విరిగేలా కొట్టాడు. దీంతో ఈ నలుగురు వృద్ధులను మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. సైకో దిలీప్(35)ను పోలీసులు అదుపులోకి తీసుకొని ఇతనిపై కేసు నమెదు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు ఎస్ఐ మధు రామచంద్రుడు తెలిపారు.

CHANGE OF NAME

I,CHALLA NADIA (OLD NAME), PASSPORT NO K0671916,K K VADDIPALLI COLONY(VI) THUMMACHETLAPALLI (PO, CHITVEL M, ANNAMAIH DIST, AP. HAS CHANGED MY NAME AS CHALLA NADIYA(NEW NAME. W/O CHALLA SASI KUMAR.

## అయ్యప్పలకు ముస్లిం సోదరుల అన్నదానం



**గాలివీడు, డిసెంబర్ 13(ప్రభాతవార్త):**
మండల కేంద్రంలోని గేటు వద్దనున్న శ్రీ రామాలయంలో అయ్యప్ప స్వాములకు స్థానిక అమీర్ టీవీఎస్ షోరూం యజమాని ఎస్కే నిజాముద్దీన్, అమీన్ మెడికల్ అమీన్ ఇతర ముస్లిం సోదరులు అన్నదానం చేసి మత సామరస్యాన్ని ఘనంగా చాటారు. అయ్యప్ప స్వాములు వారిని నిండు మనసుతో ఆశీర్వదించారు. అయ్యప్ప స్వాములకు నిజాముద్దీన్, అమీన్‌లు స్వయంగా వడ్డించారు. అనంతరం వారు కూడా అక్కడే భిక్ష చేశవారు. అయ్యప్ప స్వాములు కూడా మత సామరస్యాన్ని ఘనంగా చాటుతూ వారికి ఆశీర్వచనాలు ఇచ్చారు. అయ్యప్ప భక్తులకు గత కొన్నేళ్లుగా శబరిమలైకి వెళ్లేటపుడు ప్రయాణంలో మెడికల్ కిట్లు, పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఈ సాంప్రదాయం కొనసాగుతోందని నిజాం అమీన్‌లు తెలిపారు. మత సామరస్యాన్ని చాటుతున్న ముస్లిం సోదరులకు స్వాములు ధన్యవాదాలు తెలిపారు.

## సదస్సులు ద్వారానే భూ సమస్యల పరిష్కారం



**లక్కిరెడ్డిపల్లి : డిసెంబర్ 13 ప్రభాత వార్త**
రెవెన్యూ సదస్సుల ద్వారానే భూ సమస్యలు పరిష్కార మవుతాయని మండల తహసీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దిన్నెపాడు గ్రామంలో మండల తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని భూ సమస్యలను పరిష్కరించుకొనుటకు రెవెన్యూ సదస్సులు మంచి వేదికని తెలిపారు. టీడీపీ మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ మాట్లాడుతూ మీ భూమి మీ హక్కు కార్యక్రమం క్రింద జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు ప్రతి గ్రామం లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో భారీగా భూ ఆక్రమణలు జరిగాయని అందుకోసం ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో ఫ్రీ హోల్డ్, మ్యూటేషన్, 22ఏ, డీకేటీ రిసర్వే ఇతర రెవెన్యూ సమస్యల పైన దృష్టి సారించాలని, రెవెన్యూ సదస్సులో వచ్చినటువంటి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ పి.డి. సత్యనారాయణ, మండల సర్వేయార్ మదన్ మోహన్, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ శంకరావు జయరాం, రామ్మోహన్ రెడ్డి, ధర్మరాజు, సిద్ధక వెంకట్రామిరెడ్డి, ఓబులేసు, సుదర్శన్ బాబు, సయ్యద్ మసూద్, ముక్తర్ అహ్మద్, అచ్చిరాజు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమీషనర్‌ను అభినందించిన మొల్ల సాహితీ పీఠం




**బద్వేలు, డిసెంబర్ 13, ప్రభాత వార్త**
బద్వేలు మున్సిపల్ కమిషనర్ వి. నరసింహారెడ్డి సేవలను శుక్రవారం మొల్ల సాహితీ పీఠం అభినందించింది. ఇందులో భాగంగా మొల్ల కార్యాలయంలో ఆయనను సేవా పురస్కారంతో సత్కరించింది. ఈ సందర్భంగా సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్, డాక్టర్ గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ, నరసింహారెడ్డి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన, వంద రోజులలోనే, తన దృష్టికి వచ్చిన పలు సమస్యల పట్ల తక్షణమే స్పందించి, సత్వరం పరిష్కార దిశగా కృషి చేస్తూ, ప్రజల మన్ననలను పొందారన్నారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్ల వంటి మౌలిక సదుపాయాలు పట్టణంలో మెరుగయ్యాయన్నారు. ఇందుకు కమిషనర్ నరసింహారెడ్డిని, పట్టణ ప్లానింగ్ అధికారి సతీష్ కుమార్‌ను, వారి సిబ్బందిని అభినందిస్తున్నానన్నారు. అనంతరం నరసింహారెడ్డిని, సతీష్ కుమార్ ను,మొల్ల సేవా పురస్కారంతో,శ్రీ భాగ్యరత్న ఫౌండేషన్ పక్షాన ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఠం సభ్యులు పెంచలయ్య, మహబూబ్ బాషా, పురపాలిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఇందుకు మున్సిపల్ కమిషనర్, ప్లానింగ్ అధికారి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వరి,మినుము,రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**మైదుకూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**
అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి,మినుము పంట రైతులను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు నాయకుడు ఏవి.రమణ ప్రభుత్వాన్ని కోరారు. రైతుసేవాసమితి ఆధ్వర్యంలో దెబ్బతిన్న వరి, మినుము పొలాన్ని పరిశీలించి మాట్లాడుతూ ఎకరాకు 30,000 పెట్టుబడి పెట్టి దాదాపు వంద రోజులు పంటను కాపాడుకొని పది రోజుల్లో పంట కోత సమయంలో పకృతి విపత్తుల వల్ల రైతులపై తన వికృత రూపం ప్రదర్శించడం వల్ల గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు పంట నష్టపోవడం జరిగిందని ప్రభుత్వము రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సం జీవరాయుడు, రామాంజనేయరెడ్డి, పోలయ్య, చిన్నబుజ్జి, రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవం

**వాల్మీకిపురం డిసెంబర్ 13 ప్రభాతవార్త ః**



పడమర పొలిమేర ధర్మపథం శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి సమూహ దేవాలయంలో కృత్తికానక్షత్రం సందర్భంగా శుక్రవారం శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. షిరిడి సాయి సాలిగ్రామ తిరునారాయణ ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు శాస్త్రోక్తంగా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం నిర్వహించారు. ఉత్సవమూర్తులను ఆలయంలోని కళ్యాణ మండపంలో ప్రత్యేకంగా అలంకరించి మంగళ వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో బాసింగ ధారణ, కంకణ ధారణ, యజ్ఞోపవితం, మాంగల్యధారణ, తలంబ్రాలు, ఎదుర్కోలు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరిపించారు. భక్తులకు తీర్థ,అన్న ప్రసాద వితరణ చేశారు. అలాగే సుబ్రహ్మణ్యస్వామి జననం గురించి భక్తులకు వివరించి హోమాధి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ట్రస్ట్ సభ్యులు మురళీమోహన్, పద్మ, రాధమ్మ, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పర్యాటక అభివృద్ధిపై అవగాహన




**పీలేరు డిసెంబర్ 13 ప్రభాతవార్త ః**
సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీలేరులో రెండు రోజుల జాతీయ సదస్సు సమాపనోత్సవ కార్యక్రమం జయప్రదంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎం శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు. సమాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సవితా విశ్వవిద్యాలయం చెన్నై నుండి విచ్చేసిన ఆచార్య మిల్టన్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పర్యాటకం పట్ల ఔత్సాహకులకు ప్రకృతి ప్రేమికులకు సాహస కృత్యాలు ఇష్టపడే వారికి ఆసక్తి పెరిగిందని దాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు పర్యాటక విధానాలను రూపొందించుకోవాలని తెలిపారు. పర్యావరణ పర్యాటక వలన కేవలం ఆర్థిక వృద్ధి అనే కోణంలోనే కాక పర్యావరణ అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ పర్యావరణ అవగాహన అనే అంశాల పైన కూడా విద్యార్థి స్థాయి నుండే అవగాహన కార్యక్రమాలను చేపట్టాల్సి ఉందని తెలియజేశారు. పర్యావరణ పర్యాటక వలన ప్రకృతికి హాని జరగని విధంగా విధానాలు రూపొందించుకోవాలని తెలియజేశారు. భౌగోళిక వైవిధ్యం ఎక్కువగా ఉన్న భారతదేశంలో పర్యావరణ పర్యాటకంలో అనేక రకాల అవకాశాలు ఉన్నాయని ఇందుకు సంబంధించి పర్యాటక ప్రదేశాలను గుర్తించి అభివృద్ధి చేసి ప్రచారం కల్పించి ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా గార్డెన్ సిటీ విశ్వవిద్యాలయం బెంగళూరుకు చెందిన డాక్టర్ సుమిత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భారత దేశంలో భారత దేశంలో పర్యాటక రంగంలో పరిశోధన అధ్యయనాలు ఊపొందుకున్నాయని వాటి అధ్యయన ఫలితాలను వివిధ రంగాలకు అన్వయింపజేసి అభివృద్ధి ఫలాలను పొందాల్సిన సమయం ఆసన్నమైనదని తెలిపారు. ఆధ్యాత్మిక, ఆరోగ్య, పర్యావరణ రంగాలలో పర్యాటకాన్ని అనుసంధానం చేయడం ద్వారా బహుముఖీన అభివృద్ధికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. భారతదేశ ఆధ్యాత్మిక ఆరోగ్య పర్యాటక అంశాలలో వైవిధ్యం కలిగి అపారమైన అవకాశాలకు కేంద్రంగా ఉండడం చేత అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించి పర్యాటక రంగంలో కొత్త పుంతలు తొక్కడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సదస్సు సమన్వయకర్త డాక్టర్ వెంకట రమణయ్య, గుల్బర్గా కేంద్రీ విశ్వవిద్యాలయ ఆచార్యులు గంగినేని రంగనాథం, అధ్యాపకులు సంధ్యా ఆదూరి, రఫీ, ఖాదర్ బాషా, ప్రశాంత్మాట్లాడుతున్న విశ్వవిద్యాలయాల కళాశాలల అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్లప్పుడు అన్నదాతకు అండగా వైయస్సార్ సిపి

**కడప కలెక్టరేట్ డిసెంబర్ 13 ప్రభాతవార్త**
కడప వైయస్సార్ పార్టి ఆఫీస్ నుండి భారీ ర్యాలీగా వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, కమలాపురం మాజీ ఎంఎల్ఏ రవీంద్రనాథ్ రెడ్డి మాజీ డిప్యూటీ సీఎం అంజాత్ బాషా బద్వేల్ ఎమ్మెల్యే సుధా కడప మేయర్ సురేష్ బాబు ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి కమాలాపురం ఇంచార్జ్ నరేన్ రెడ్డి జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘు రామి రెడ్డి మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి నియోజకవర్గం నాయకులు కడప కార్పొరేటర్లు మాజీ చైర్మన్లు కార్యకర్తలు కడప కలెక్టరేట్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్‌కు రైతు సమస్యలపై వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ మోసాలను నిలదీస్తూ అన్యాయాలను ప్రశ్నిస్తూ రైతన్నలు ఇవాళ రోడ్డెక్కారని ఆరునెలల కాలంలోనే చంద్రబాబుపై ప్రజావ్యతిరేకతకు ఇవ్వాళ్టి కార్యక్రమం అద్దంపట్టిందన్నారు. దీన్ని అడ్డుకోవడానికి చంద్రబాబు పోలీసులను ఉపయోగించుకుని పార్టీ నాయకులపైన, రైతులపైన హౌస్ అరెస్టులకు బెదిరింపులకు దిగినా ఎక్కడా వెనకడుగు వేయకుండా తమ డిమాండ్లు వినిపించడం జరుగుతుందన్నారు చంద్రబాబు ప్రజలకు రైతులకు ఇస్తానన్న సూపర్ సిక్స్‌ను గుర్తుచేస్తూ అందులో భాగంగా ప్రతిఏటా పెట్టుబడి సహాయం కింద రూ.20వేలు ఎందుకు ఇవ్వడం లేదని రైతన్నలు ప్రశ్నించడం తప్పా. ఖరీఫ్ రబీ సీజన్ ముగిసిన ఇంతవరకు



రైతులకు ఇవ్వాల్సిన పెట్టుబడి సాయం ఇవ్వకపోవడంపై అన్నదాతల పై కూటమి ప్రభుత్వానికి ఏ మేరకు చిత్తశుద్ధి ఉందో ఇట్లే చెప్పచ్చు అన్నారు. ఈ అంశాలపై కలెక్టర్లకు డిమాండ్ పత్రాలు అందించకూడదా. తీవ్రంగా నష్టపోతున్న నేపథ్యంలో రైతులు ఇది కూడా చేయకూడదని అడ్డుపడ్డం చంద్రబాబు రాక్షస మనస్తత్వానికి నిదర్శనమన్నారు. అప్రజాస్వామికంగా జరుగుతున్న ఈ నీటి సంఘాల ఎన్నికలను ఖండిస్తూ, బహిష్కరించాలని వైయస్సార్‌సీపీ నిర్ణయం తీసుకుందన్నారు రైతుల తరఫున ఎప్పుడూ వారికి అండగా ఉంటూ వైయస్సార్‌సీపీ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని తెలిపారు

# ప్రతి ఒక్కరికి గూడు

### జిల్లాగృహ నిర్మాణ శాఖ పీడి సాంబశివయ్య

**సంబేపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త ః**



జిల్లా వ్యాప్తంగా ప్రజలకు లబ్ధిదారులకు అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరికి గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తామని జిల్లాగృహ నిర్మాణ శాఖ పిడి ఎస్. వి. సాంబశివయ్య తెలిపారు. అన్నమయ్య జిల్లాలో లబ్ధిదారులకు గృహ నిర్మాణం, బిల్లులు ఏ విధంగా ఇవ్వాలో, జిల్లాలో గృహ నిర్మాణ శాఖ, జరిగిన పనులు, జరగబోయే పనులు గురించి వివరిస్తూ సంబేపల్లి వార్తా ప్రతినిధి కి ఇచ్చిన ముఖాముఖిలో ఆయన వివరించారు.

**జిల్లాల గృహ నిర్మాణశాఖ కార్యాలయ వివరాలు తెలపండి?**
అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా రాయచోటి రాజంపేట మదనపల్లె డివిజన్లో ఉన్నారు. రాయచోటి రాజంపేట రైల్వేకోడూర్ మదనపల్లె పీలేరు తంబాలపల్లి ప్రాంతాలలో డీఈలు ఉన్నారు. మండలానికి ఒక్కొకరు చొప్పున 30 మండలాలకు 30 మంది ఏ ఈ లు, 22 మంది వర్క్ ఇన్స్పెక్టర్లు జిల్లా వ్యాప్తంగా ఉన్నారు.

**జిల్లాలో గత ఐదు సంవత్సరాలు కాలంలో ఎన్ని గృహాలు మంజూరు అయ్యాయి? ఎన్ని పూర్తయినాయి?**
జిల్లా వ్యాప్తంగా 5 సంవత్సరాల నుండి ఇప్పటివరకు 79,721 గృహాలు మంజూరు కావడం జరిగింది. ఇప్పటివరకు 36974 గృహ నిర్మాణాలు పూర్తి కావడం జరిగింది.మిగిలిన 34083 గృహాలు వివిధ దశలలో ఉన్నాయి. ఇప్పటివరకు అసలే నిర్మాణం మొదలు పెట్టనవి 12,946 ఉన్నాయి.

**లబ్ధిదారులకు గృహ నిర్మాణం పూర్తి చేసినవారికి ఎంత బడ్జెట్ చెల్లించారు?**
ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా రూ. 858 కోట్లు చెల్లించడం జరిగింది.

**ఇంకా పూర్తికాని గృహాలు ఎన్ని ఉన్నాయి**
జవాబు: 6,078 ఉన్నాయి.

**లబ్ధిదారులకు సబ్సిడీ రూపంలో ఎప్పుడు అందిస్తారు?**
లబ్ధిదారులు, అతనికి కేటాయించిన గృహములు పూర్తి చేసిన వారం రోజుల్లో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో చెల్లించడం జరుగుతుంది.

**కొత్తగా గృహాలు మంజూరు కావలసిన వాళ్లకు జతపరిచిన దరఖాస్తులు తెలియజేయండి?**
లబ్ధిదారులు అదే గ్రామంలో నివాసం ఉంటూ,భార్యాభర్తలు ఆధార్ కార్డులు, రేషన్ కార్డు,బ్యాంక్,ఫోన్ నెంబర్ లింకు ఉన్నటువంటి, అకౌంట్లు, ఇన్కమ్ సర్టిఫికేట్, పాన్‌కార్డులు, లబ్ధిదారుల సంతకం, ఫోన్ నెంబరు పత్రాలను జత పరచవలెను.

**జిల్లాలో గతంలో ఎన్ని లేఔట్లు ఎన్ని ఉన్నాయి?**
జిల్లాలో మొత్తం జిల్లా వ్యాప్తంగా 342 లేఔట్ కాలనీలు ఉన్నాయి.

**నూతన గృహాలకు కొరకు సంబంధించిన లబ్ధిదారులు ఎక్కడ సంప్రదించాలి?**
నూతన గృహాలకు కొరకు, దగ్గర్లో ఉన్న గ్రామ సచివాలయంలో, లేదా మండల గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో పైన తెలిపిన పత్రాలు తీసుకొని సంబంధిం త అధికారులకు సంతకం చేసి ఇవ్వాలి. దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దు. గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఆఫీసులో గాని సంబంధిత సచివాలయంలో గాని మాత్రమే నివాస గృహము కొరకు దంఖాస్తు చేసుకోవాలెను. ఎవరికి డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదు. అట్లు ఎవరైనా డబ్బులు అడిగిన ఎడల తాను నివసిస్తున్న నియోజకవర్గం ఎమ్మెల్యేకి గాని గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయవలెను.

## బహిరంగ మల, మూత్ర విసర్జన నిషేధం

**బద్వేల్ అర్బన్ ,డిసెంబర్ 13 (ప్రభాతవార్త);**



పురపాలక సంఘం నందు బహిరంగ మల, మూత్ర విసర్జన నిషేధమని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు శుక్రవారం పట్టణంలోని పోరుమామిళ్ళ రోడ్డు ఉదయం పారిశుధ్య పనులు పర్యవేక్షణలో భాగంగా మార్కెట్‌ను పరిశీలించారు. మార్కెట్‌కు వచ్చే వ్యాపారస్తులు గానీ, ప్రజలుగానీ, చుట్టుపక్కల నివాసితులుగానీ బహిరంగ మల మూత్ర విసర్జన చేయరాదన్నారు. ఇందుకు హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేసాము అన్నారు. మార్కెట్ ఎదురుగా వుండే సులభ్ కంప్లెక్స్ ను వాడుకోవలేను. బహిరంగ మలిసర్జన చేయరాదు. మార్కెట్ పరిసర ప్రాంతాలే గాకుండా పురపాలక పరిధిలో ఎక్కడ కూడా బహిరంగ మలమూత్ర విసర్జన చేయకుండా ఇళ్లలోని మరుగుదొడ్లు వాడుకోవాలన్నారు. బహిరంగ మల, మూత్ర విసర్జన వలన పర్యావరణ కలుషితం కావడమే కాకుండా రోగాల వ్యాప్తికి మూలం అన్నారు. పారిశుధ్య సిబ్బంది కూడా మార్కెట్ మరియు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

## వైభవంగా వెల్లాలలో హనుమంతవ్రతం



**రాజుపాళెం,డిశంబరు13, ప్రభాతవార్త.**
మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో శ్రీసంజీవరాయస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీహనుమంతవ్రతం కార్యక్రమంను వేదపండితులు వైభవంగా నిర్వహించారు. పూర్వం శ్రీఆంజనేయస్వామి స్వయంగా పెరుగుతుంటే ఆనాటి శాస్త్రవిజ్ఞాన పండితులు స్వామివారిశిరస్సు పైన రాగి చెంబునుబొర్ల ఉంచి స్వామివారి విగ్రహం పెరుగటను నియంత్రించబడిన శ్రీసంజీవరాయ స్వామి మహావిగ్రహం రూపంలో భక్తులకు దర్శమిచ్చుట ఆదేవుడివిశిష్టత. ఈ క్షేత్రంలో శ్రీహనుమంతవ్రతంను పండితులు, భక్తులు హోమం, వ్రతం, ప్రత్యేక పూజలు, హనుమాన్‌చాలీస పఠణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పండితులు వ్రతంతో పాటు వ్రతమహత్యంను వివరించారు.ఈకార్యక్రమంలో జియల్ నారాయణరెడ్డి, సుబ్బిరెడ్డి, ప్రసాదరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

**బద్వేలు అర్బన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**
ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఒక్క విద్యలోనే కాకుండా పలు రంగాలలో నైపుణ్యతను సాధించాలని ఇందుకు పాఠశాలలే పునాదులు కావాలని యోగివేమన యూనివర్సిటీఈసీ.మెంబర్ కొండపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. గత ఆదివారం నెల్లూరు పట్టణంలో జరిగిన తెలుగు బుక్ ఆఫ్‌రికార్డ్స్‌లో భాగంగా 10 గంటల పాటు జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో బద్వేలు పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పాల్గొని అవార్డులు సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం పాఠశాలలో కరస్పాండెంట్ క్రాంతి కుమార్ అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైన కొండపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థులంటే చదువుకునే యంత్రాల్లాగా తయ్యారయ్యారని, కేవలం చదువు తప్ప మానసిక ఉల్లాసానికి ఎంతో దూరమైన తరుణంలో బద్వేలు పబ్లిక్ పాఠశాల ఈ ఘనత సాధించడం అభినందనీయమన్నారు. అలాగే ప్రస్తుత పరిస్థితులలో నానాటికి అంతరించి పోతున్న భరతనాట్యం, కూచిపూడి వంటి వాటికి అరుదైన అవకాశం కల్పిస్తూ పాఠశాలలో ఇలాంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వడంపై కరస్పాండెంట్ క్రాంతికుమార్, సతీమణి శ్రీ దివ్యలను ఆయనప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచే పట్టుదల, ఆత్మవిశ్వాసం, అకుంఠిత దీక్షలాంటి వాటిగురించి తెలియజేసి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం ఉపాధ్యాయుల ద్వారానే సాధ్యమవుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. చదువుకునే విద్యార్థులు కొంతసేపు మాత్రమే ఇంటి వద్ద ఉంటారని మిగతా సమయమంతా గుడిలాంటి బడిలోనే గడపాలని అలాంటి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత గురువులపై ఉందన్నారు. అంతేగాక ఈ పోటీ ప్రపంచంలో మార్కులు తక్కువ వస్తే ఆత్మహత్యే శరణ్యమని విద్యార్థులు భావిస్తున్నారని, ఇదిచాలా పెద్ద తప్పు అని, వారు తీసుకునే నిర్ణయం కన్న తల్లిదండ్రులకు శిక్ష అవుతుందనే విషయాన్ని గుర్తించాలన్నారు.అలాగే సెల్‌ఫోన్ భూతానికి దూరంగా ఉంచడం సరైనదన్నారు. పై విషయాలను మార్గదర్శకంగా తీసుకున్న బద్వేలు పబ్లిక్ పాఠశాల వార విద్యార్థులకు వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వడంపై ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజులలో ఈ పాఠశాల మరింత ఉన్నత స్థాయికి ఎదిగి విద్యార్థులకు మంచి విద్యతో పాటు కళలపై కూడా శిక్షణ ఇవ్వాలన్నారు. తద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడి నుంచి బయటపడడమే కాకుండా తాము ఏదైనా సాధించగలమనే నమ్మకం వారిలో వస్తుందని సూచించారు.అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొండపల్లి సుబ్బారావుతో పాటు, మొల్ల సాహితీ పీఠం అధ్యక్షులు గానుగపెంట హనుమంతరావును శాలువాతో ఘనంగా సత్కరించారు.



### స్వర్ణాంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తుకు

# కలిసికట్టుగా కృషి చేయాలి



**రాయచోటి డిసెంబరు 13 ప్రభాతవార్త**
స్వర్ణఆంధ్ర విజన్ 2047 లక్ష్య సాధనలో భాగస్వాములై స్వర్ణాంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తుకు కలిసికట్టుగా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులకు సూచించారు. శుక్రవారం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వర్ణ ఆంధ్ర 2047 విజన్‌ను ఆవిష్కరించడమైనది. సదరు కార్యక్రమాన్ని రాయచోటి కలెక్టరేట్ నందలి పిజిఆర్ఎస్ హాలులో వర్చువల్‌గా ఏర్పాటుచేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ వీక్షించారు. అనంతరం జేసి మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర విజన్‌లో పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికి నీటి భద్రత, రైతువ్యవసాయ సాంకేతికత, ప్రపంచ స్థాయి పంపిణీ వ్యవస్థ, శక్తి మరియు ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాలలో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛ ఆంధ్ర, అన్ని దశలలో సమగ్ర సాంకేతికత తదితర అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం విజన్ డాక్యుమెంట్ను రూపొందించి నేడు ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఆయా అంశాలలో పరిపూర్ణమైన అభివృద్ధిని సాధించి అన్నమయ్య జిల్లా మరియు స్వర్ణాంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తుకు కృషి చేద్దామని జేసీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్‌రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత ప్రజా సమస్యల పరిష్కారమే...



**ప్రొద్దుటూరు డిసెంబర్ 13 ప్రభాతవార్త**
గ్రామీణ ప్రాంత ప్రజా సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రొద్దుటూరు మండలం గోపవరం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సంస్థలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల భూ సమస్యల దరఖాస్తులను ఆయన స్వీకరించారు. గ్రామంలోని భూ సమస్యలు, సామాజిక సమస్యలు పరిష్కరించుకునేందుకు ప్రతి ఒక్కరూ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక గ్రామ నాయకులు లక్ష్మణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం చేస్తున్నందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు పలు రకాల సమస్యలపై 16 దరఖాస్తులు అధికారులకు ఇచ్చామని 4 అక్కడికక్కడే ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి సమక్షంలో పరిష్కారం చూపారన్నారు మిగిలిన సమస్యలను 45 రోజుల లోపల పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలపడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి పచ్చల పుల్లయ్య మండల తాసిల్దార్ గంగయ్య యువ నాయకులు బచ్చల వీర ప్రతాప్ గగ్గుటూరు గఫూర్ సుబ్బరాయుడు గాలిపోతుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనే ఆరోగ్యవంతమైన గ్రామం



**పుల్లంపేట: డిసెంబర్ 13( ప్రభాతవార్త)**
ఎంపీడీవో కార్యాలయంలో స్థానికీకరణ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై రెండవ రోజు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల అభివృద్ధి కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 12 , 13వ తేదీలలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికరణలో భాగంగా సచివాలయ సిబ్బందికి, మండల స్థాయి అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో పేదరిక నిర్మూలన ఆరోగ్యవంతమైన గ్రామం, బాలల స్నేహపూర్వక గ్రామపంచాయతీ, నీటి సమృద్ధి కలిగిన గ్రామపంచాయతీ, క్లీన్ అండ్ గ్రీన్ గ్రామపంచాయతీ సదుపాయాల కల్పన, సామాజిక న్యాయం మరియు సామాజిక భద్రత కలిగిన గ్రామం, సుపరిపాలన కలిగిన గ్రామం, మహిళా స్నేహ పూర్వక గ్రామం మొదలగు దీములను గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి చేయుటకు శిక్షకులు పూర్తిస్థాయిలో వివరించడం జరిగింది. వీటిని పూర్తిస్థాయిలో అమలు పరిచిన యెడల సుస్థిర అభివృద్ధి అనేది సాధ్యమవుతుందన్నారు. శిక్షణా కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అంగన్వాడికి సంబంధించిన సిబ్బంది, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక టంగుటూరు ఉరుసు

### ఎడ్ల బండ్ల పోటీలను ప్రారంభించిన మేడా

**రాజంపేట డిసెంబర్ 13 ప్రభాతవార్త.**
నందలూరు మండలం టంగుటూరు గ్రామంలో నిర్వహించే శ్రీ శ్రీ హజరత్ ఖాదరవల్లి దర్గా ఉరుసు మహోత్సవాలు మతసామరస్యాలకు ప్రతీక అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని శుక్రవారం నిర్వహించినచివరి రోజు ఉరుసు మహోత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎడ్లబండ్ల పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. టంగుటూరులో జరిగే ఉరుసు మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి ఇతర జిల్లాల నుంచి వేలాదిమంది తరలివచ్చి ఉరుసు మహోత్సవాన్ని తిలకించారన్నారు. అంతకుముందు గ్రామంలోని యూత్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలోని కేకును కట్ చేసి ఉరుసు కార్యక్రమాలను ప్రారంభించిపాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేడాకు గ్రామస్తులు, యూత్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాణాసంచా పేల్చుతూ ఘనంగా ఎడ్లబండ్ల పోటీలు జరిగే పాఠశాలలోనికి ఆహ్వానించారు. గజమాలతో సత్కరించి ఆయనకు సన్మానం చేసిస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో నందలూరు మండల మాజీ ఎంపీపీ భువన బోయిన లక్ష్మీనరసయ్య, సర్పంచ్ మైనుద్దీన్, ఎంపీటీసీ పెంచలయ్య, మదన మోహనపురం సర్పంచ్చుక్క యానాది, కోనాపురం ఉపసర్పంచి పుల్లయ్య, నీటి సంఘం మాజి అధ్యక్షుడు చుక్క కొండయ్య, అంబేద్కర్ పాఠశాల చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

